రాష్ట్రస్థాయి ర్యాంకర్‌కు అభినందన

రాముడును సన్మానిస్తున్న పీజీ ప్రిన్సిపాల్ చంద్రకిరణ్

పాలమూరు, జూలై 9 : పీయూలో పీహెచ్‌డీ చేస్తున్న విద్యార్థి రాముడు హెచ్‌సీయూ ఎంట్రెన్స్‌లో ప్రథమ ర్యాంకు సాధించడంతోపాటు యూజీసీ నిర్వహించిన నెట్, జేఆర్‌ఎఫ్‌లో అర్హత సాధించారు. దీంతో మంగళవారం పీయూ ప్రిన్సిపాల్ డా. చంద్రకిరణ్ ఆధ్వర్యంలో విద్యార్థి రాముడును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ కృష్ణయ్య, ప్లేస్మెంట్ అధికారి అర్జున్‌కుమార్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

పీయూలో ప్రాంగణ ఎంపికలు

పాలమూరు, జూలై 9 : పాలమూరు విశ్వవిద్యాలయంలో ఎంఎస్‌డబ్ల్యూ ప్లేస్మెంట్, ఉదయం ఫౌండేషన్ బెంగళూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ మేళాకు 30 మంది విద్యార్థులు హాజరుకాగా 16 మందిని సెకండ్ లిస్టుకు ఎంపిక చేసినట్లు ప్లేస్మెంట్ అధికారి అర్జున్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, బండిపర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి

శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మూసాపేట(అడ్డాకుల), జూలై 9 : ఆశ్వరావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీరాములు ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునగల శెట్టి బాలరాజు, పాతూరు సతీశ్ కోరారు. మంగళవారం అడ్డాకుల మండల కేంద్రంలో ఎస్సై శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్వరావుపేటలో ఎస్సైగా పనిచేస్తున్న దళిత ఎస్సై శ్రీరాములుపై ఆగ్రకుల అధికారులు తక్కువకులం వాడని చిన్నచూపు చూస్తూ, వేధించడం వల్లనే అవమానాలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు, అందుకు కారకులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. అతను చనిపోతూ ఇచ్చిన మరణవాంగ్మూలంలో చెప్పిన ప్రతిఒక్క మాటకు విలువనిస్తూ అందుకు కారకులైన వారిని సర్వీస్ నుంచి తొలగించాలని, చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు ర మేశ్, మాజీ ఎంపీటీసీ భీమన్నయాదవ్, గ్రామ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హామీలు భేషరతుగా అమలు చేయాలి

తాసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నారాయణపేట, జూలై 9 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను భేషరతుగా అమలు చేయాలని చేయాలని బీజేపీ పట్టణ, మండలాధ్యక్షులు వెంకటయ్య, సాయిబన్న డిమాండ్ చేశారు. మంగళవారం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తాసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగిరెడ్డి, నారాయణరెడ్డి, ప్రభాకర్, దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ, బీజేవైఎం మండల అధ్యక్షుడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

భర్త హత్య కేసులో.. నిందితురాలికి యావజ్జీవ కారాగార శిక్ష

నారాయణపేట, జూలై 9 : భర్తను హత్య చేసిన కేసులో నిందితురాలికి యావజ్జీవ కారాగార శిక్షతోపాటు రూ.20వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే మరికల్ మండలం పెద్దచింతకుంటకు చెందిన శ్రీనివాసులు, సుజాత లు భార్యాభర్తలు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. డిసెంబర్ 2022లో శ్రీ నివాసులు హత్య గురికాగా, ఆయన మృతిపై భార్య సుజాతపై అనుమానం వ్యక్తం చేస్తూ మృతుని బంధువు పరమేశ్వర్ మరికల్ పోలీస్ స్టేషన్‌లో 7.12.2022న ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్సై అశోక్‌బాబు ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, సీఐ శ్రీకాంత్‌రెడ్డి చార్జీ షీట్ నమోదు చేయగా, అప్పటి సీఐ రాంలాల్ విచారణ ప్రారంభించారు.

అయితే సుజాతకు ఇతరులతో వివాహేతర సంబంధాలు ఉన్నాయని, భర్త మద్యం మత్తులో నిద్రిస్తుండగా ముఖంపై దిండు ఉంచి హత్య చేసినట్లు విచారణలో గుర్తించారు. ఈ ఘటనపై సాక్షుల వాగ్మూలం విన్న జిల్లా ప్ర ధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ నేరస్తురాలికి యావజ్జీవ కారాగార శిక్ష, రూ. 20వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కేసు విచారణ పారదర్శకంగా చేపట్టిన, నేరస్తురాలికి శిక్షపడేలా చేసిన ప్రస్తుత సీఐ రాజేందర్‌రెడ్డి, ఎస్సై మురళీ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శంకరయ్య, కోర్టు డ్యూటీ అధికారులు బాలఈరప్ప, శ్రీధర్, హనుమంతులను డీఎస్పీ లింగయ్య అభినందించారు.

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంఈవో రాజునాయక్

నవాబ్‌పేట, జూలై 9 : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించినప్పుడే భవిష్యత్‌లో రాణించగలుగుతారని ఎంఈవో రాజునాయక్ అన్నారు. మండలంలోని చెన్నారెడ్డిపల్లి పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంఈవో ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ఏకరూప దుస్తులు, వర్క్‌బుక్కులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్యాంసుందర్‌రెడ్డి, రాములు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Smt. Prameela Alagada W/o Kanth Kumar Alagada, age 28 years, Occ: Business, R/o H.no.6-30, Jajapur Village, Narayanpet Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot No.102 admeasuring 160 Sq.Yrds., out of Sy.No.374 & 375, situated at KR Nagar colony, Singaram Village Shivara of Narayanpet Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Plot No.103, **West:** Plot No. 101, **North:** 33 Ft wide road, **South:** Plot No.111

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలు

హన్వాడ : కొత్తపేటలో బోనాలతో ఊరేంగింపుగా వెళ్తున్న మహిళలు

పేటలో పోతురాజు విన్యాసాలు

మరికల్, జూలై 9 : మండల కేంద్రంలో మంగళవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో పురుషులు అంబలితో బోనాలు తీసుకొని పోచమ్మ తల్లికి పోసి గొర్రెలకు ఎలాంటి రోగాలు రాకుండా చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. అదేవిధంగా సాయంత్రం మహిళలతో బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి ప్రత్యేక పూజలు, నేవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కురుమసంఘం నాయకులు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు..

ధన్వాడ, జూలై 9 : ధన్వాడ మండలంలోని కంసాన్‌పల్లి, హన్మాన్‌పల్లి, ధన్వాడ గ్రామాల్లో మంగళవారం పోలమ్మ బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో పెద్ద ఎత్తున ఊ రేగింపు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమాల్లో ఆయాగ్రామాల పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా బోనాలు

మాగనూర్, జూలై 9 : సకాలంలో వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని గ్రామస్తులు మైసమ్మతల్లిని వేడుకున్నారు. మంగళవారం మాగనూర్‌లో మైసమ్మ బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్యామలమ్మ, మాజీ సర్పంచ్ రాజు, మాజీఉపసర్పంచ్ సుధా తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాలు

హన్వాడ, జూలై 9 : మండలంలోని కొత్తపేటలో మంగళవారం పోచమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అందంగా అలంకరించిన బోనాలతో డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అరుణ్, మాజీ సర్పంచ్ చెన్నమ్మ, నాయకులు డబ్బ రాములు, శ్రీనివాసులు, వెంకటయ్య, చెన్నయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం

మాట్లాడుతున్న ఏబీవీపీ ఉమ్మడి పాలమూరు ప్రముఖ్ రామచంద్ర

నారాయణపేట, జూలై 9 : విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ నిరంతర పోరాటం చేస్తుందని ఆ సంస్థ ఉమ్మడి పాలమూరు ప్రముఖ్ రామచంద్ర, ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్యవహ ప్రభాకర్ అన్నారు. ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని చౌక్‌బజార్‌లో నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యులు ప్రసాద్‌శెట్టి, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేశ్, నగర కార్యదర్శి చరణ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్, వెంకటరమణ, వెంకటేశ్, వివేకానందతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, జూలై 9 : ధన్వాడ మండల కేంద్రంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రవికుమార్‌గౌడ్, బాలరాజు, నవీన్, శివ, శ్రీహరి, భాను, సాయి, రవి, విష్ణువర్ధన్‌రెడ్డి, కురుమూర్తి పాల్గొన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్లలో ఏబీవీపి 76వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని నేతాజీచౌక్‌లో ఏబీవీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఎస్ఎఫ్‌డీ ప్రముఖ్ స్వామి, విభాగ్ కన్వీనర్ మణిరవీంద్ర, సాయికుమార్, రాఘవేంద్ర, శివ, వీరమోహన్, నవనీత్‌రెడ్డి, జయకృష్ణ, శివ, రవీంద్ర, శృతి, శివరంజని, నవనీత, నవ్యశ్రీ, పద్మావతి పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

మక్తల్, జూలై 9 : ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మక్తల్ వివేకానంద చౌరస్తాలో భరతమాత, వివేకానంద చిత్రపటాలకు పూలమాలలు వేసి వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పూర్వపు ఏబీవీపీ మక్తల్ బాగ్ కన్వీనర్ మంజునాథ్ మాట్లాడుతూ లక్షలాదిమంది విద్యార్థులను జాతీయ వాద లక్షణాలున్న నాయకులుగా తీర్చిదిద్దిన మాతృ సంస్థ ఏబీవీపీ అన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు

పాలమూరు, జూలై 9 : మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఏబీవీపీ కన్వీనర్ సతీశ్ ఏబీవీపీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మానస, శివ, అరవింద్, శివసాగర్, కార్తీక్, నవీన్, భవానీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌లో ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి

దీక్షను ఉద్దేశించి మాట్లాడుతున్న గోపాల్

నారాయణపేట టౌన్, జూలై 9 : అంగన్‌వాడీ ఉద్యోగులకు మెరుగైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ కోరారు. పట్టణంలోని మున్సిపల్ పార్క్ వద్ద చేపట్టిన అంగన్‌వాడీల రిలే దీక్షలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందుతున్న అంగన్‌వాడీలకు గౌరవం ఇవ్వకుండా బలవంతంగా పంపించడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి బాల్‌రాం, అంగన్‌వాడీ టీచర్లు గోవిందమ్మ, బాలమ్మ, తిప్పమ్మ, పద్మమ్మ, లక్ష్మమ్మ, నర్సింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌పీ, సీఆర్‌టీల సమస్యలు పరిష్కరించాలి

బాలానగర్, జూలై 9 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2009లో సర్వశిక్షా అభియాన్‌లో చేరినప్పటి నుంచి వివిధ శాఖల్లో గొడ్డుచాకిరీ చేస్తున్నామని మండలంలోని సీఆర్‌పీ, సీఆర్‌టీ, ఐఈఆర్‌పీ, మెసెంజర్స్, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు దీప్లానాయక్, యాదయ్య, యాదగిరి, లోకేశ్వరి, తిరుపతయ్య, శోభారాణి, తులసి, అనిత తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 14 ఏండ్లుగా విద్యాశాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న తమకు ఎండీఎం విధులు, పుస్తకాలు, దుస్తులు చేరవేయడం, పిల్లల వివరాలు ఆన్‌లైన్లో నమోదు చేయడం, కార్యాలయాలు, పరిసరాలను శుభ్రం చేయడం, భద్రతావిధులు, ఆడిటింగ్, విద్యాసమావేశాలు ఏర్పాటు చేయడం, ఉన్నతాధికారులు ఇచ్చే ఆదేశాలను అమలు చేయడం వంటి పనులను నిర్వహిస్తున్నామని, అయితే చాలిచాలని వేతనాలతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం తమకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం అమలు చేయాలని కోరారు.

డ్రైవర్లు రోడ్డు నియమాలు పాటించాలి

డ్రైవర్లకు సూచనలు ఇస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు

నారాయణపేట, జూలై 9 : వాహనాల డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో టిప్పర్, ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు ఉండాలని, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. అనుమతి లేకుండా ఇసుక, మట్టి తరలిస్తే కేసుల నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

ఉపాధ్యాయుడిని బదిలీ చేయొద్దని వినతి

తాసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దొర్రితండా, పలుగుతండా గిరిజనులు

హన్వాడ, జూలై 9 : దొర్రితండా ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుడు మలేశ్‌ను బదిలీ చేయొద్దని మంగళవారం మూడు తండాల గ్రామస్తులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు తాసీల్దార్ కిష్టానాయక్, ఎంఈవో రాజు నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు మాట్లాడుతూ తమ పాఠశాలల్లో ఉపాధ్యాయుడు మల్లేశ్ 8ఏండ్ల నుంచి పనిచేయడం వల్ల 100మంది పిల్లలు గురుకుల పాఠశాలలకు ఎంపికైయ్యారు. గతంలో 5నుంచి 10మంది పిల్లలు ఉండేవారు ఇప్పుడు 45మంది పిల్లలు పాఠశాలకు రావడం జరుగుతుందన్నారు. అందుకే తమ పాఠశాల నుంచి సార్‌ను బదిలీ చేయవద్దని కోరారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

మక్తల్ కేజీబీవీలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అఖిల

మక్తల్, జూలై 9 : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మక్తల్ మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అఖిలారాజశేఖర్‌రెడ్డి అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కేజీబీవీ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌వో రాధిక, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మరికల్‌లో...

మరికల్, జూలై 9 : ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీవో పావని కోరారు. మంగళవారం వన మహోత్సవాన్ని పురస్కరించుకొని అప్పంపల్లి కెనాల్ పక్కన పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి జ్యోతితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కజొన్న@రూ.2,370

జడ్చర్ల, జూలై 9 : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం మొక్కజొన్నకు అత్యధికంగా క్వింటా రూ.2,370ధర పలికింది. బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌కు 125క్వింటాళ్ల మొక్కజొన్న అమ్మకానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.2,370 ధర పలికింది. అదేవిధంగా 6క్వింటాళ్ల హంసరకం ధాన్యం అమ్మకానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.1,443ధర లభించింది. అదేవిధంగా 33క్వింటాళ్ల ఆర్ఎన్ఆర్ రకం ధాన్యం అమ్మకానికి రాగా దానికి క్వింటాకు గరిష్ఠంగా రూ.2,052 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

బాధిత కుటుంబానికి అండ

మక్తల్, జూలై 9 : మక్తల్‌లోని కేశవనగర్‌లో ఇంటి పెద్ద దిక్కున కోల్పోయిన బాధిత కుటుంబానికి సుభిక్ష అగ్రి ఫౌండేషన్ సంస్థ వారు అండగా నిలిచి వారి జీవనోపాధికి మేకలను అందించి కుటుంబానికి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే మక్తల్ పట్టణానికి చెందిన బండారి శ్రీను కొన్ని రోజుల కిందట మృతి చెందడంతో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నది ఈ విషయం తెలుసుకున్న సుభిక్ష అగ్రి ఫౌండేషన్ సంస్థ సభ్యులు మంగళవారం మృతుడి కుటుంబానికి జీవనోపాధి కోసం నాలుగు మేకలుకొని అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటున్న సంస్థ సభ్యులను పట్టణవాసులు అభినందించారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఊట్కూర్, జూలై 9 : బదిలీపై వెళ్తున్న ఓబ్లాపూర్ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు గురునాథ్, ఉపాధ్యాయురాలు అరుంధతిని మంగళవారం గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించి ఉంగరాలను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్ఎం శకుంతల, పాఠశాల చైర్మన్ లక్ష్మి, నోడల్ అధికారి సురేశ్, నాయకులు లక్ష్మారెడ్డి, సత్యనారాయణరెడ్డి, అనంతరాములుగౌడ్, భీంరెడ్డి పాల్గొన్నారు.

కొత్తమొల్గరలో వనమహోత్సవం

మొక్కలు నాటుతున్న ఎంపీడీవో

భూత్పూర్, జూలై 9 : మండలంలోని కొత్తమొల్గరలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో ప్రభాకరాచారి తెలిపారు. మంగళవారం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా, రోడ్డు వెంబడి, ప్రభుత్వ స్థలాల్లో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మొగుల్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతుల రుణాలు మాఫీ చేయాలి

ధన్వాడ, జూలై 9 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ వెంటనే రూ.2లక్షలలోపు రుణాలన్నింటినీ మాఫీ చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. రైతుల రుణాలు మాఫీ చేయాలని కోరుతూ మంగళవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గోవర్ధన్‌గౌడ్, రాంచంద్రయ్య, మాకం సురేందర్, నర్సింహులు, బాలరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బస్సులను నడిపించాలి

డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

నారాయణపేట టౌన్, జూలై 9 : మండలంలోని వివిధ గ్రామాలకు బస్సులను పునరుద్ధరించాలని పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శులు గౌస్, వెంకటేశ్ కోరారు. మంగళవారం ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మీసుధకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని కోటకొండ, అభంగాపూర్, బండగొండ, తిరుమలాపూర్ గ్రామాలకు రోడ్డు పనులు జరుగుతుండడంతో బస్సులు నిలిపివేడయంతో జిల్లా కేంద్రానికి వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించి విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో నాయకులు మహేశ్, లక్ష్మణ్, ప్రవీణ్, నవీన్, వెంకటేశ్, ప్రసాద్, అనిల్, రాజు, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పంట లెక్కలు పక్కగా ఉండాలి - డీఏవో జాన్‌సూదర్

మాగనూర్, జూలై 9 : పంటలకు సంబంధించిన లెక్కలు పక్కాగా ఉండాలని డీఏవో జాన్‌సుధాకర్ అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో పంటల నమోదు ప్రక్రియను మంగళవారం డీఏవో పరిశీలించారు. అనంతరం మాగనూర్ రైతువేదికలో కొనసాగుతున్న రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సుదర్శన్‌గౌడ్, హరీశ్, అపర్ణతోపాటు రైతులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో పంటలను పరిశీలిస్తున్న డీఏవో జాన్‌సుధాకర్